

www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY



సంపుటి: 01 సంచిక: 250 హైదరాబాద్ శనివారం 03-01-2026 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## యూట్యూబర్ అన్వేష్‌కు బిగుస్తున్న ఉచ్చు..



03

హిందూ దేవతలపై

వ్యాఖ్యల కేసులో యూట్యూబర్

అన్వేష్‌పై దర్యాప్తు ముమ్మరం

అన్వేష్ యూజర్ ఐడీ

వివరాల కోసం ఇన్‌స్టాగ్రామ్‌కు

లేఖ రాసిన పోలీసులు

కరాటే కల్యాణి ఫిర్యాదు మేరకు

పలు సెక్షన్ల కింద కేసు నమోదు

అన్వేష్‌ను అరెస్ట్ చేయాలని

హిందూ సంఘాల డిమాండ్

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తేనే బీఆర్ఎస్ మనుగడ సాధ్యం..

**చిట్ చాట్‌లో ఎమ్మెల్సీ**

**కవిత కీలక వ్యాఖ్యలు..**

**అసెంబ్లీకి కేసీఆర్ రాకపోతే**

**బీఆర్ఎస్ పని ఖతం..**

**కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడం తప్పు..**

**ఉద్యమ నాయకుడిపై మాట్లాడే**

**ముందు రేవంత్ ఆలోచించాలి: కవిత**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

మీడియాతో చిట్ చాట్ లో కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేసింది. కేసీఆర్ ను కసబ్ తో పోల్చడం తప్పు.. రేవంత్ ను రెండుసార్లు ఉరి వేయాల్సి ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమ నాయకుడిపై మాట్లాడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి.. కేసీఆర్ పై రేవంత్ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆయన కూతురుగా నాకు రక్తం ఉడుకుతుంది.. ప్యాకేజీలు అమ్ముకున్న ట్రబుల్, బబుల్ షూటర్ ఏం చెబుతారని విమర్శించింది. సిట్ ముందు నేను హాజరై అన్ని వివరాలు చెబుతా.. బీఆర్ఎస్ మనుగడ సాధ్యం కావాలంటే

..మిగతా 0లో





## అసెంబ్లీని బహిష్కరించిన బీఆర్ఎస్..

**నేడు అసెంబ్లీని బహిష్కరించాలని**

**బీఆర్ఎస్ నిర్ణయం..**

02

**అసెంబ్లీలో మాట్లాడే అవకాశం**

**ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతల ఆందోళన..**

**అసెంబ్లీని ముఖ్యమంత్రి**

**రేవంత్ బూతులమయం చేసేశాడు..**

**సభను ఏకపక్షంగా నడిపిస్తున్నారు..**

**అందుకే వాకౌట్ చేశాం: హరీష్ రావు**

### రేవంత్ మాటలు మూసీ కంటే కంపుగా ఉన్నాయి..

**మూసీ పేరుతో ఇండ్లను కూల్చివేస్తే ఊరుకోం..**

**బుల్డోజర్ల కింద పడుకుని అడ్డుకుంటాం..**

**మూసీ సుందరీకరణకు ఎంత ఖర్చు అవుతుంది?**

02

# ఈ మనుషుల విషం.. మూసీలో మురికి కంటే ఎక్కువ..



**మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందే..**

**ఆ కంపు చూడండి.. విషపుంతో నిండిపోయాయి: మూసీ**

**పునరుజ్జీవనానికి ప్రభుత్వ కార్యాచరణ.. మార్చి 31 డెడ్‌లైన్**

**ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4 వేల కోట్ల రుణం.. గోదావరి జలాల తరలింపు**

**గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం**

**బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళిక**

**హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో అత్యంత కీలకమైన మూసీ నది పునరుజ్జీవనంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. మార్చి 31వ తేదీలోగా ప్రాజెక్టు అంచనాలు పూర్తి చేసి, టెండర్లు పిలవడం ద్వారా అభివృద్ధి పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై జోక్యం చేసుకున్న సీఎం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ విస్తృత లక్ష్యాలను, ప్రణాళికలను సభ్యులకు వివరించారు. ఈ బృహత్ ప్రాజెక్టు కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించిందని, కేంద్రం నుంచి కూడా అవసరమైన అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలించి, అందులో 15 టీఎంసీలను నగర తాగునీటి అవసరాలకు, మిగిలిన 5 టీఎంసీలతో మూసీలో నిరంతరం శుద్ధమైన నీరు ప్రవహించేలా చూస్తామని స్పష్టం చేశారు.
ప్రాజెక్టులో భాగంగా గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవున ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు సీఎం చెప్పారు. దీంతో పాటు, బాపూ ఘాట్ వద్ద మూసా ఈసా నదుల సంగమ ప్రదేశంలో 'V' ఆకారంలో 'గాంధీ సరోవర్' అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది

..మిగతా 2లో

## కేసీఆర్ వదిలిన బాణం.. కవిత

**కవిత ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్నారా**

**లేదా అనే విషయం వెల్లడించాలన్న మంత్రి**

**కేసీఆర్‌ను విమర్శిస్తే స్పందించిన కవిత,**

**హరీశ్ రావుపై విమర్శలకు**

**స్పందించలేదని వ్యాఖ్య**

**కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా**

**కవిత ఉన్నారన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



03

### దుర్గం చెరువును ఆక్రమించారంటూ ఫిర్యాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై కేసు

దుర్గం చెరువులో 5 ఎకరాల స్థలం

ఆక్రమించారని ఆరోపణలు

హైడ్రా ఫిర్యాదుతో కేసు నమోదు

చేసిన మాదాపూర్ పోలీసులు

ఆక్రమిత స్థలాన్ని ప్రైవేట్ ట్రావెల్స్

పార్కింగ్‌కు ఇచ్చినట్లు గుర్తింపు



02

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

**బటాలియన్ కమాండర్**

**బర్సే దేవా లొంగుబాటు**

**మడవి హిడ్మా**

**సన్నిహితుడిగా పేరు**

**బర్సే దేవాతో పాటు**

**మరో 19 మంది**

**మావోయిస్టు కమిటీ**

**సభ్యులు లొంగుబాటు**



02

## మహారాష్ట్రలోని ఆలయం వద్ద కశ్మీర్ బనేగా పాకిస్థాన్ పాట..

**ఆలయం ఎదురుగా వున్న సెలూన్‌లో లౌడ్‌స్పీకర్‌లో ప్లే చేసిన యువకుడు**

**దేశ సమగ్రతకు భంగం కలిగించారంటూ కేసు నమోదు, అరెస్ట్**

**దుర్గామాత ఆలయం వద్ద ఘటనతో ఉద్రిక్తత**

**మహారాష్ట్ర, (సిద్దిపేట పవర్):**

మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఓ షాకింగ్ ఘటన వెలుగుచూసింది. చిన్చోటి ప్రాంతంలోని ఓ ఆలయం సమీపంలో దేశ వ్యతిరేక, రెచ్చగొట్టే పాటలు ప్లే చేసినందుకు గాను 25 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసిన ఈ ఘటనపై నాయిగావ్ పోలీసులు కేసు నమోదు చేశారు. దేశ సమగ్రతకు భంగం కలిగించేలా వ్యవహరించిన సదరు యువకుడిపై కఠిన చర్యలు తీసుకున్నారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాయిగావ్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పె



క్టర్ పంకజ్ కిల్జే మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. కరమ్‌పాడలోని దుర్గామాత ఆలయానికి ఎదురుగా ఉన్న 'రుహాన్

..మిగతా 3లో

## గిగ్ వర్కర్లు మనుషులు.. డేటా పాయింట్లు కాదు

**గిగ్ వర్కర్లను మనుషులుగా**

**చూడాలన్న ఆప్ ఎంపీ**

**దేశవ్యాప్త గిగ్ వర్కర్ల సమ్మెకు**

**మద్దతు తెలిపిన రాఘవ్ చద్దా**

**కంపెనీలు కార్మికుల శ్రమ వల్లే**

**ఎదిగాయని వ్యాఖ్య**

**10 నిమిషాల డెలివరీ విధానం**

**కార్మికులను హింసించడమేనని విమర్శ**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

గిగ్ వర్కర్లను కేవలం పక్కన పడేసే డేటా పాయింట్లుగా కాకుండా మనుషులుగా చూడాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా అన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్లు చేపట్టిన సమ్మెకు ఆయన శుక్రవారం తన పూర్తి మద్దతు ప్రకటించారు. జొమాటో, స్విగ్గీ,

..మిగతా 2లో



## దుర్గం చెరువును ఆక్రమించారంటూ ఫిర్యాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై కేసు

- **దుర్గం చెరువులో 5 ఎకరాల స్థలం ఆక్రమించారని ఆరోపణలు**
- **హైడ్రా ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు**
- **ఆక్రమిత స్థలాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ పార్కింగ్‌కు ఇచ్చినట్లు గుర్తింపు**



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

దుర్గం చెరువు ఆక్రమణల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చెరువు స్థలాన్ని ఆక్రమించారన్న ఆరోపణల నేపథ్యంలో ఎమ్మెల్యేతో పాటు వెంకట్ రెడ్డి అనే వ్యక్తిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. హైడ్రా అధికారుల ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గం చెరువు పరిధిలో దాదాపు ఐదు ఎకరాల స్థలాన్ని కబ్జా చేసినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. చెరువు ప్రాంతాన్ని మట్టి, రాళ్లతో నింపి చదును చేశారని, అనంతరం ఆ స్థలాన్ని ఎస్‌టీఎస్ (STS) ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వారికి పార్కింగ్ కోసం అద్దెకు ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. ఇలా అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ భూమి ద్వారా నిందితులు అక్రమ ఆదాయం పొందుతున్నారని హైడ్రా తన ఫిర్యాదులో పేర్కొంది.

వాస్తవానికి 2014లోనే హెచ్ఎమ్‌డీఏ దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, నోటిఫికేషన్ ఉన్నప్పటికీ నిబంధనలను ఉల్లంఘించి ఆక్రమణలు జరిగాయని అధికారులు గుర్తించారు. ఈ ఆక్రమణలపై హైడ్రా సూపర్వైజర్ క్రాంతి ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు స్పందించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డిలపై బీఎన్ఎస్ చట్టంలోని 329(3), 3(5) సెక్షన్లతో పాటు పీడీపీపీ యాక్ట్ సెక్షన్ 3 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తేనే బీఆర్ఎస్ మనుగడ సాధ్యం..

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సూచించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి నీటి ప్రాజెక్టులపై వివరణ ఇవ్వాలి.. లేదంటే బీఆర్ఎస్ ను ఎవరు కాపడలేరని కవిత పేర్కొనింది.

ఇక, బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం జాగృతినే అని కవిత తెలిపింది. తప్పులు చేసిన వారు అసెంబ్లీలో ఏం చెబుతారు.. పిల్ల కాకులతో అసెంబ్లీ ఏం జరగదు.. రాష్ట్రం వచ్చి 12 ఏళ్ళు అవుతుంది. ఇంకా రంగారెడ్డి జిల్లాకు నీళ్లు ఇవ్వలేదు. ఇంకా ఎప్పుడు ఇస్తారు? అని ప్రశ్నించింది. మోసం చేసిన వ్యక్తికే మళ్ళీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి ఇస్తే ఎలా? అని అడిగింది. ఆంధ్ర నాయకులకు ఉన్న ఐక్యత తెలంగాణ నాయకులకు లేదన్నారు. నీళ్ల గురించి కేసీఆర్ కంటే రేవంత్ కు ఎక్కువ తెలుసా? హరీష్ కు ఎక్కువ తెలుసా?.. ఉమ్మడి పాలమూరు జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారు.. పెన్షన్లు రావడం లేదు, కరెంటు రావడం లేదు, మిషన్ భగీరథ పడకేసిందని కవిత మండిపడింది.

అయితే, అసలు నిజాన్ని ప్రజలకు చెప్పాల్సిన కేసీఆర్ సభకు రాకుండా టీఆర్ఎస్ ను సర్వ నాశనం చేసిన హరీష్ రావుకు పాలమూరు మీద మాట్లాడే అవకాశం సభలో ఇవ్వడం ఏందీ అని కల్వకుంట్ల కవిత ప్రశ్నించింది. అప్పుడు జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు చంద్రబాబులు తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం చేశారు.. అప్పుడు టీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ అదే తరహా విధానాన్ని అమలు చేస్తుందన్నారు. నేను కేసీఆర్ తో మాట్లాడక ఆరు నెలలు అవుతుంది అని చెప్పుకొచ్చింది. వచ్చే ఎన్నికల్లో బలమైన రాజకీయ శక్తిగా మారుతాం. ఎన్నికల్లో పోటీ చేస్తాం.. నాకు కొత్త పార్టీపై క్లారిటీ ఉంది.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఔట్ రైట్ గా పోటీ చేస్తామని తేల్చి చెప్పింది. మా యాత్రలో కూడా పబ్లిక్ పార్టీ పెట్టే దాని గురించే అడుగుతున్నారు.. పప్పన్నం తింటాం.. పాదయాత్ర చేస్తాం ఇదే నా ఫిలాసఫీ.. నన్ను అవమానకరంగా పార్టీ లోంచి సస్పెండ్ చేశారు.. నేను ఆ పార్టీలోకి వెళ్ళను.. మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసింది నేను ఒక్కదాన్నే.. 2006 నుంచి 2014 వరకు జాగృతి పేరుతో పని చేశా.. మిగతా నాయకులు కేసీఆర్ చెప్పినట్లు పని చేశారని కవిత వెల్లడించింది.





# ఈ మనుషుల విషం.. మూసీలో మురికి కంటే ఎక్కువ..

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ఆలోచనగా వెల్లడించారు.

మూసీ నది కాలుష్యం వల్ల పరివాహక ప్రాంతాల్లో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తింటున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల వ్యర్థాలు, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఒకప్పుడు నిజాం హయాంలో మూసీ తీరంలో గొప్ప అభివృద్ధి జరిగిందని, 1908 వరదల తర్వాత ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు మూసీకి పూర్వవైభవం తీసుకువస్తామని అన్నారు.

ప్రాజెక్టులో భాగంగా మంచిరేవుల వద్ద పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, మూసీ తీరంలో గురుద్వారా, మసీదు, చర్చి వంటివి నిర్మించి మతసామరస్యాన్ని చాటుతామని చెప్పారు. ప్రస్తుతం కన్సల్టెన్సీల ద్వారా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నామని, అది పూర్తయిన వెంటనే శాసనసభలో సభ్యుల ముందు ఉంచి, వారి సలహాలు తీసుకుని ముందుకు వెళ్తామని సీఎం హామీ ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన నివాసాలు కల్పిస్తామని, హైదరాబాద్‌ను పర్యావరణ హిత నగరంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.



## మావోయిస్టు పార్టీకు భారీ ఎదురుదెబ్బ

- **బటాలియన్ కమాండర్ బర్సే దేవా లొంగుబాటు**
- **మడవి హిడ్మా సన్నిహితుడిగా పేరు**
- **బర్సే దేవాతో పాటు మరో 19 మంది**
- **మావోయిస్టు కమిటీ సభ్యులు లొంగుబాటు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) బటాలియన్ నెంబర్ 1 కమాండర్, మడవి హిడ్మా సన్నిహితుడు బర్సే దేవా (అలియాస్ బర్సా సుక్కా) తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ ఘటన జనవరి 2, 2026న జరిగినట్లు సమాచారం. తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి ఎదుట ఆయన లొంగిపోయారు.

బర్సే దేవా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోని పువర్తి గ్రామానికి చెందినవారు. ఇదే గ్రామానికి చెందిన మడవి హిడ్మా సన్నిహితుడిగా, ఆయనతో కలిసి మావోయిస్టు పార్టీలో చేరి పలు దాడులు, అంబుష్‌లలో పాల్గొన్నారు. హిడ్మా మరణం తర్వాత బటాలియన్ నెంబర్ 1 కమాండర్‌గా బర్సే దేవా బాధ్యతలు స్వీకరించారు. హిడ్మా గత ఏడాది (2025) నవంబర్ 18న ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్‌లో మరణించారు. హిడ్మా మరణంతో మావోయిస్టులకు ఇప్పటికే భారీ నష్టం జరిగింది, ఇప్పుడు బర్సే దేవా లొంగుబాటు మరింత దెబ్బ తీస్తుందని అంచనా.

బర్సే దేవాతో పాటు మరో 19 మంది మావోయిస్టు కమిటీ సభ్యులు కూడా లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వీరంతా తెలంగాణఛత్తీస్‌గఢ్‌మహారాష్ట్ర సరిహద్దు అడవుల్లో పట్టుబడినట్లు సోషల్ మీడియాలో పుకార్లు వినిపిస్తున్నాయి, అయితే ఇది అధికారికంగా నిర్ధారణ కాలేదు. రాబోయే రోజుల్లో వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

పీఎల్‌జీఏ మావోయిస్టు పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎంసీ)కు వెన్నెముకగా ఉండేది. 2004లో మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియాతో విలీనమైన తర్వాత ఏర్పడిన ఈ సైన్యం గరిష్టంగా 8 బటాలియన్లు, 13 ప్లటూన్లతో 10,000 నుంచి 12,000 మంది సభ్యులను కలిగి ఉండేది. బర్సే దేవా లొంగుబాటుతో పీఎల్‌జీఏ కార్యకలాపాలు ముగిసినట్లేనని, మావోయిస్టు పార్టీ సైనిక శక్తి తీవ్రంగా దెబ్బతిన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం, ఆర్థిక సాయం, వైద్య సహాయం, సమాజంలో పునరేకీకరణకు సహకారం అందిస్తుంది. 2025లో మాత్రమే తెలంగాణలో 509 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ హిడ్మా మరణం తర్వాత బర్సే దేవా కుటుంబానికి పునరావాస అవకాశాల గురించి అప్పీల్ చేశారు, ఇది లొంగుబాటుకు దారితీసినట్లు తెలుస్తోంది.

ఈ లొంగుబాటు మావోయిస్టు నెట్‌వర్క్‌పై భద్రతా బలగాల ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో జరిగింది. కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కాగర్' ద్వారా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రతరం చేసింది. యువ క్యాడర్లలో అసంతృప్తి, అంతర్గత విభేదాలు కూడా పార్టీని బలహీనపరుస్తున్నాయి.



## గిగ్ వర్కర్లు మనుషులు.. డేటా పాయింట్లు కాదు

మొదటిపేజీ తరువాయి

బ్లింకిట్ వంటి సంస్థల డెలివరీ రైడర్లతో తాను సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నానని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

సరైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (TGPWU), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్‌బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ (IFAT) సంయుక్తంగా ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. వేలాది మంది డెలివరీ పార్ట్‌నర్లు తమ యాప్‌లను లాగ్ ఆఫ్ చేయడంతో న్యూ ఇయర్ వంటి రద్దీ రోజున పలు నగరాల్లో డెలివరీలు ఆలస్యమయ్యాయి.

ఈ సందర్భంగా రాఘవ్ చద్దా మాట్లాడుతూ.. "ఈ ప్లాట్‌ఫామ్‌లు కేవలం అల్గారిథమ్‌ల వల్ల విజయవంతం కాలేదు. కార్మికుల చెమట, శ్రమ వల్లే అవి ఈ స్థాయికి చేరాయి. అలాంటి వారిని గౌరవంగా చూడాలి" అని పేర్కొన్నారు. కంపెనీలను ఉన్నత స్థాయికి చేర్చిన డెలివరీ రైడర్లు, తమ గొంతు వినిపించడం కోసం రోడ్డెక్కడం విచారకరమని అన్నారు.

"గిగ్ ఎకానమీ అనేది అపరాధ భావన లేని దోపిడీ వ్యవస్థగా మారకూడదు. తక్కువ వేతనాలు, ఎక్కువ పనిగంటలు, సామాజిక భద్రత లేకపోవడం వంటివి వారిని వేధిస్తున్నాయి. '10 నిమిషాల డెలివరీ' విధానం కార్మికులపై శారీరక, మానసిక ఒత్తిడిని పెంచుతోంది. వారు రోబోలు కాదు, బానిసలు అంతకన్నా కాదు" అని చద్దా వ్యాఖ్యానించారు.



## రేవంత్ మాటలు మూసీ కంటే కంపుగా ఉన్నాయి..

- **మూసీ పేరుతో ఇండ్లను కూల్చివేస్తే ఊరుకోం..**
- **బుల్డోజర్ల కింద పడుకుని అడ్డుకుంటాం..**
- **అసలు మూసీ సుందరీకరణకు ఎంత ఖర్చు అవుతుంది?**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

సీఎం రేవంత్ రెడ్డి మాటలు మూసీ కంటే కంపుగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సభలో ఉన్న సభ్యులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని ఆయన తెలిపారు. సభ్యుల హక్కులను కాపాడాల్సింది స్పీకరేనని స్పష్టం చేశారు. ఏడు రోజులు సభ నడుపుతామని బీఏసీలో చర్చించామని హరీశ్‌రావు తెలిపారు. కానీ బీఏసీ కాపీలో 7 రోజులు అని ఎక్కడా లేదని పేర్కొన్నారు. సభ ఎజెండా వివరాలు అర్ధరాత్రి 2 గంటలకు వస్తే.. సభ్యులు ఎలా ప్రిపేర్ అవుతారని ఆయన ప్రశ్నించారు.

కాగా, రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ సుందరీకరణ అంశంపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.



## అసెంబ్లీని బహిష్కరించిన బీఆర్ఎస్..

- **రేపు అసెంబ్లీని బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయం..**
- **అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతల ఆందోళన..**
- **అసెంబ్లీని ముఖ్యమంత్రి రేవంత్ బూతులమయం చేసేశాడు..**
- **సభను ఏకపక్షంగా నడిపిస్తున్నారు.. అందుకే వాకౌట్ చేశాం: హరీష్ రావు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

నేటి అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రేపటి సభకు హాజరు కావొద్దని పేర్కొన్నారు. రేపు ఉదయం తెలంగాణ భవన్ లో కృష్ణా నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది.

ఈ సందర్భంగా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గన్ పార్క్ దగ్గర నిరసన తెలియజేశారు. ఇక, మీడియాతో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య రీతిలో దిగి వస్తూ శాసనసభ నిబంధనలు లేకుండా సభను నడుపుతున్నారని ఆరోపించారు. బీఏసీలో మాట్లాడిన మాటలు, తీసుకున్న నిర్ణయాలు వేరు అసెంబ్లీలో పెట్టినవి వేరు.. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు పెట్టకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీకి సంబంధించి కొన్ని ప్రశ్నలను సభలో సందించాం.. వాటిపై సమాధానాలు ఇవ్వకుండా సీఎం మాట్లాడుతున్నారు.. అసెంబ్లీని సీఎం బూతులమయం చేశాడని ఎద్దేవా చేశారు. ఇలా మాట్లాడిన స్పీకర్ ఆయనకి అడ్డు చెప్పలేదు.. బీఆర్ఎస్ కి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోతే ఇక సభకు ఎందుకు రావాలని హరీష్ రావు ప్రశ్నించారు.




అయితే, రాహుల్ గాంధీ పార్లమెంటులో ప్రధానమంత్రి మీద మాట్లాడటం లేదా అని హరీష్ రావు అడిగారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే బాధ్యత మాకు ఉంది.. మూసీ కంటే ముఖ్యమంత్రి మాటల కంపు సభలో ఎక్కువైంది.. ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాల్సి ఉంది.. గాంధీభవన్ లో మాట్లాడే సొల్లు అసెంబ్లీలో మాట్లాడతారా అని ప్రశ్నించారు. దీని కోసమైనా అసెంబ్లీ పెట్టడం.. మల్లన్న సాగర్ నుంచే కాళేశ్వరం ప్రాజెక్టులోకి నీరు తెస్తున్నారా అని అడిగాం.. మూసీ ప్రక్షాళనకు నడుము బిగించిందే బీఆర్ఎస్.. బాడీ షేమింగ్ కు ముఖ్యమంత్రి పాల్పడుతున్నారు.. రౌడీషీటర్స్ ఇంకా మంచిగా మాట్లాడుతారని హరీష్ రావు అన్నారు.

ఇక, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. మైక్ ఇవ్వకుండా శాసనసభలో కూర్చోవడం వెస్ట్.. స్పీకర్ పక్షపాత వైఖరికి నిరసనగా ఈ సెషన్ ను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తుంది.. సభలో అందరికీ సమాన హక్కులు ఉండాలి.. సీఎం అడ్డగోలుగా మాట్లాడితే స్పీకర్ అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు.

## యూట్యూబర్ అన్వేష్‌కు బిగుస్తున్న ఉచ్చు..

- హిందూ దేవతలపై వ్యాఖ్యల కేసులో యూట్యూబర్ అన్వేష్‌పై దర్యాప్తు ముమ్మరం
- అన్వేష్ యూజర్ ఐడీ వివరాల కోసం ఇన్‌స్టాగ్రామ్‌కు లేఖ రాసిన పోలీసులు
- కరాటే కల్యాణి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- విదేశాల్లో ఉన్న అన్వేష్‌ను అరెస్ట్ చేయాలని హిందూ సంఘాల డిమాండ్



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** హిందూ దేవతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చిక్కుల్లో పడిన యూట్యూబర్ అన్వేష్‌పై పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. విదేశాల్లో ఉంటున్న అన్వేష్ యూజర్ ఐడీ, ఇతర వివరాలు అందించాలని కోరుతూ ఇన్‌స్టాగ్రామ్ యాజమాన్యానికి సైబర్ క్రైమ్ పోలీసులు లేఖ రాశారు. ప్రస్తుతం ఆ సంస్థ నుంచి వచ్చే సమాధానం కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.

ఇటీవల నటుడు శివాజీ హీరోయిన్ల వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ అన్వేష్ ఒక వీడియో చేశారు. అందులో హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదిపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలపై సినీనటి కరాటే కల్యాణి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు అన్వేష్‌పై బీఎన్ఎస్ సెక్షన్లు 352, 79, 299తో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 67 కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా పలు హిందూ సంఘాలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అన్వేష్‌పై వివిధ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అతడిని వెంటనే భారత్‌కు రప్పించి కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ నుంచి వివరాలు అందిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిబద్ధతకు నిదర్శనం బాలానగర్ ఎస్ఐ హాజీ మియాకు ఉత్తమ సేవా పతకం !

**కూకట్ పల్లి, జనవరి 02(సిద్దిపేట పవర్):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హాజీమియా తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు. విధి నిర్వహణలో చూపిన చిత్తశుద్ధి, అంకితభావం, ప్రజా సేవలో ప్రతిబింబించిన నిజాయితీకి గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉత్తమ సేవా పతకం కు ఎంపిక చేసింది. తెలంగాణ పోలీస్ శాఖలో సేవలలో విశిష్టతను చాటిన అధికారులకు మాత్రమే లభించే ఈ అరుదైన గౌరవం, హాజీ మియా చేసిన నిర్విరామ సేవలకు నిదర్శనంగా నిలిచింది. ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ, విధి కట్టుబాటులో ఆయన చూపిన నిబద్ధత ప్రభుత్వ స్థాయిలో గుర్తింపు పొందడం పోలీస్ శాఖకు గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా శుక్రవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఎస్ఐ హాజీ మియాను ప్రత్యేకంగా అభినందించారు. సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖకు విశేష సేవలందించినందుకు గాను బాలానగర్ ఎస్ఐ హాజీ మియా ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం మా అందరికీ గర్వకారణం. విధుల్లో నిబద్ధత, నిజాయితీతో పనిచేసే అధికారులకు ప్రజల గుర్తింపుతో పాటు ప్రభుత్వ గౌరవం కూడా లభిస్తుంది. ప్రతి పోలీస్ అధికారి చట్ట పరిధిలో ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందించాలని విధుల్లో రాణించి పతకాలు పొందడం జీవితంలో మధుర జ్ఞాపకాలుగా మిగులుతాయని, హాజీ మియా ఎంపిక తోటి అధికారులకు, సిబ్బందికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఎస్ఐ హాజీ మియా మరింత ఉన్నతమైన సేవలు అందించి పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సీఐ నర్సింహా రాజు ఆకాంక్షించారు.




# కేసీఆర్ వదిలిన బాణం.. కవిత

- కవిత ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్నారా లేదా అనే విషయం వెల్లడించాలన్న మంత్రి
- కేసీఆర్‌ను విమర్శిస్తే స్పందించిన కవిత, హరీశ్ రావుపై విమర్శలకు స్పందించలేదని వ్యాఖ్య
- కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా కవిత ఉన్నారన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** కవిత ప్రస్తుతం కేసీఆర్‌కు సన్నిహితంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులందరినీ దూరం చేసే ధోరణిలో మాట్లాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కేసీఆర్ రోజూ అసెంబ్లీకి వస్తే బీఆర్ఎస్ పుంజుకుంటుందన్న కవిత వ్యాఖ్యలు ఆమె రాజకీయ భవిష్యత్తను ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కవిత ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారో లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు కవిత వెంటనే స్పందించారని, కానీ హరీశ్ రావుపై చేసిన విమర్శలపై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని కోమటిరెడ్డి నిలదీశారు. ఇది చూస్తుంటే కవిత కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా ఉన్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని కవిత ప్రశ్నించి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని కవిత స్వయంగా అంగీకరించడం హర్షణీయమని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని కవిత స్వయంగా ఆరోపిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.




## లంచం తీసుకుంటూ కొల్లూరు ఎస్ఐ ఎసిబి ట్రాప్‌లో చిక్కాడు!

**హైదరాబాద్, జనవరి 02(సిద్దిపేట పవర్):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. రమేష్ లంచం డిమాండ్ చేస్తూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారుల ట్రాప్‌లో పడ్డాడు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని కొల్లూరు రక్షకభట నిలయంలో నమోదైన కేసులో ఫిర్యాదుధారి పేరు తొలగించేందుకు రూ.30,000 లంచం కోరాడు. అధికారుల వెల్లడి ప్రకారం, ఎస్ఐ ఇప్పటికే రూ.5,000 తీసుకుని, మిగిలిన మొత్తం నుంచి రూ.20,000 లంచం పొందుతున్న సమయంలో ఎసిబి జాలంలో చిక్కాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేపట్టారు.



## మహారాష్ట్రలోని ఆలయం వద్ద 'కశ్మీర్ బనేగా పాకిస్థాన్' పాట..

మొదటిపేజీ తరువాయి

హెయిర్ కటింగ్ సెలూన్' నుంచి పెద్ద శబ్దంతో పాటలు వినిపించాయి. నిశితంగా పరిశీలించగా.. అది 'కశ్మీర్ బనేగా పాకిస్థాన్' (కశ్మీర్ పాకిస్థాన్‌గా మారుతుంది) అనే రెచ్చగొట్టే పాట అని గుర్తించారు. బ్లూటూత్ ద్వారా స్పీకర్లకు కనెక్ట్ చేసి మరీ ఈ పాటను ప్లే చేస్తున్నట్లు తేలింది.

**సెలూన్ లోపల తనిఖీ చేయగా..**

**ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్‌కు చెందిన అబ్దుల్ రెహమాన్**

సద్రుద్దీన్ షా (25) తన 'టెక్నో స్పార్క్ గో 2021' మొబైల్ ద్వారా యూట్యూబ్‌లో ఈ పాటను ప్లే చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గుడి సమీపంలో ఇలాంటి దేశ వ్యతిరేక పాటలు వినిపించడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అబ్దుల్ రెహమాన్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

దేశ సమగ్రతకు భంగం కలిగించడం, ప్రజల్లో శాంతిభద్రతల సమస్యలు సృష్టించడం వంటి అభియోగాలపై అబ్దుల్ రెహమాన్‌పై బీఎన్ఎస్ సెక్షన్ 197(1)(d) కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే సెలూన్‌లో పని చేస్తున్న మరో వ్యక్తిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదు. ఇలాంటి రెచ్చగొట్టే చర్యలను, జాతీయ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలను ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు.





## 10 టీవీ 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ

- వైఎస్ఆర్సిపి రాష్ట్ర పాల ఏకిరి విభాగ అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా.

**బంగారపాలెం జనవరి 02(సిద్దిపేట పవర్):** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం వైఎస్ఆర్సిపి రాష్ట్ర పాలయకరి విభాగ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా, రాజా వీధి నందు గల తన స్వగృహం నందు శుక్రవారం 10టీవీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో 10TV పూతలపట్టు నియోజకవర్గ ఇన్చార్జ్ గోపి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జయశంకర్, పూతలపట్టు నియోజకవర్గం జెట్ న్యూస్ రిపోర్టర్ పి. చిరంజీవి, జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు, బంగారుపాలెం మండల సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు, గుణ, మహీ, తదితరులు పాల్గొన్నారు.

## టంగటూర్ గ్రామంలో వీధి లైట్ల సమస్యకు పరిష్కారం

- ప్రజా సమస్యను బాధ్యతగా తీసుకున్న సర్పంచ్ బద్దం హరితకృష్ణ రెడ్డి

**శంకర్ పల్లి జనవరి 02(సిద్దిపేట పవర్):** గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గ్రామ యువ నాయకుడు బద్దం హరితకృష్ణ రెడ్డి తెలిపారు. టంగటూర్ గ్రామంలో గత కొంతకాలంగా వీధి లైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామంలో చీకటి కారణంగా రోడ్లపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, చిన్నపాటి అపఘాతాలు చోటుచేసుకునే అవకాశం ఉందని గ్రామస్తులు పలుమార్లు తన దృష్టికి తీసుకువచ్చారని హరితకృష్ణ రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలను పట్టించుకోవడం, వాటికి పరిష్కారం చూపడం తన బాధ్యతగా భావిస్తూ, వెంటనే స్పందించి వీధి లైట్ల ఏర్పాటు కోసం చర్యలు చేపట్టినట్లు చెప్పారు.



## జయంతి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

**ఖమ్మం జనవరి 02(సిద్దిపేట పవర్):** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లో నందిగామ గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు పాల వెంకటేశ్వర్లు జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి వెంకటేశ్వర్లు ని స్మరించుకుంటూ భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు వెంకటేశ్వర్లు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.




## బస్సు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులకు సింధు తపస్వి పరామర్శ

**బూర్గంపాడు జనవరి 02(సిద్దిపేట పవర్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంజనీరింగ్ కాలేజీ బస్సు అశ్వాపురం మండలం మొండికుంట వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు కె ఎల్ ఆర్ బస్సు ప్రమాదంలో గాయపడ్డ పలువురు విద్యార్థులు భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిని అంతర్జాతీయ టైక్వాండో క్రీడాకారిణి బి ఆర్ యస్ నాయకురాలు సింధు తపస్వి పరామర్శించారు వైద్యులతో మాట్లాడి సరేనా చికిత్స అందించాలని కోరారు.



## 10 టీవీ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల జనసేన పార్టీ ఇన్చార్జ్ బాలసుబ్రమణ్యం

**చిత్తూరు జిల్లా/ బంగారుపాలెం జనవరి 02(సిద్దిపేట పవర్):** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల జనసేన పార్టీ ఇన్చార్జి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం 10 టీవీ 2026వ సంవత్సర నూతన క్యాలెండర్ ను తన అనుచరులతో బంగారుపాలెం మండల వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయం ముందు ఆవిష్కరించారు. మొదటగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేరుపై అర్చన చేసి అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఇన్చార్జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ, ప్రసార మాధ్యమాల్లో రాష్ట్రంలో ముందుకు దూసుకెళుతున్న సందర్భంగా అంచలంచలుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో తులసి మండల జనరల్ కార్యదర్శి వంశి, పంచాయతీ ఇంచార్జ్ పవన్, తుంబకుప్పం పంచాయతీ ఇంచార్జ్ శంకర జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర గవర్నర్ ను

**సికింద్రాబాద్, జనవరి 02 ( సిద్దిపేట పవర్ ):**

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బిష్ణు దేవ్ వర్మ ను హైదరాబాద్ లోక్ భవన్ లో తెలంగాణ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ డాక్టర్ జీ.సు బాషిణి కలిశారు. న్యూ ఇయర్ 2026ను పురస్కరించుకొని ఆమె గవర్నర్ కు పూల బోకెను అందచేసి, కొత్త ఏడాది శుభా కాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో తెలంగాణ ప్రజలు సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని డాక్టర్ జీ. సుభాషిణి ఆకాంక్షించారు.



## ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు

**చేర్యాల, జనవరి 2 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మాజీ ఎమ్మెల్యే, జనగామ ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్వగ్రామం అయిన నర్సాయపల్లి లో ఘనంగా జరిగాయి.. ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్త లు నాయకులు అందరితో కలిసి కొము రవెల్లి మల్లన్న ను దర్శించుకొని, ర్యాలీ గా వచ్చి నర్సాయపల్లి లో పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నాడు కొమ్మూరి..ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చిత్ర పరి శ్రమ దర్శకుడు, నటుడు అయిన SV కృష్ణారెడ్డి పాల్గొన్నారు..తనకు ప్రత్యక్షం గా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ ప్రతాప్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు..కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



## కాలుష్యంతో దోమడుగు ఊరు విలవిల...

- **హెటెరో డ్రగ్స్ పై ఎన్హెచ్ఆర్సీ కి అడ్వకేట్ రామారావు ఫిర్యాదు**
- **పరిశ్రమ కాలుష్య కారకాలతో దీర్ఘకాలిక వ్యాధుల బారిన స్థానికులు**

**సికింద్రాబాద్, జనవరి 02 ( సిద్దిపేట పవర్ ) :**

సంగారెడ్డి జిల్లా దోమడుగు గ్రామం పరిశ్ర మల కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటోందని ఆరోపిస్తూ ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మనేని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్హెచ్ఆ ర్సీ)ను ఆశ్రయించారు. దోమడుగు పరిసరా ల్లో ఉన్న హెటెరో డ్రగ్స్ పరిశ్రమ కారణంగా గాలి, నీరు, భూమి తీవ్రమైన కాలుష్యానికి గురవుతున్నాయని, దీనివల్ల గ్రామ ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పరిశ్రమల వ్యర్థాల ప్రభావంతో దోమడుగు గ్రామంతో పాటు సమీప గ్రామాల ప్రజలు అనేక రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆయన తెలిపారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ రుగ్మతలు, కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయని, తాగునీరు కలుషితమై ప్రజలు దాన్ని వినియోగించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. వ్యవసాయ భూములు కూడా కాలుష్య ప్రభావంతో దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని రామారావు ఇమ్మ నేని ఆరోపించారు. గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా సరైన చర్యలు తీసుకోలే దని, తనిఖీలు కేవలం తూతూ మంత్రంగా సాగుతున్నాయని విమర్శించారు. నియం త్రణ సంస్థలు నిద్రలో ఉండటంతో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. స్వచ్ఛమైన గాలి, శు ద్ధమైన తాగునీరు, ఆరోగ్యకరమైన జీవితం ప్రతి పౌరుడి మౌలిక హక్కులని పేర్కొన్న ఆయన, పరిశ్రమల లాభాల కోసం ప్రజల హక్కులను హరించడం మానవ హక్కుల ఉల్లంఘనకు సమానమని అన్నారు. హెటెరో డ్రగ్స్ పరిశ్రమ వల్ల దోమడుగు గ్రామం బలవుతుండగా, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంద



ని ఫిర్యాదులో వివరించినట్లు తెలిపారు.ఈ వ్యవహారంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని, కాలుష్యానికి బాధ్యు లైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత గ్రామస్తులకు నష్టపరిహారం చెల్లిం చాలని రామారావు ఇమ్మనేని కోరారు. దోమడుగు ప్రజలు తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేస్తూ, ప్రభుత్వాలు మరియు నియంత్రణ సంస్థలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.

## పదకొండు కోట్ల రూపాయలతో నూతన డైట్ కళాశాల....భూమి పూజ

- **మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు...**
- **తెలంగాణ రాష్ట్రంలో విద్యలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలి...**
- **ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు....**

**మెదక్ (జనంతోడు) ప్రతినిధి**

మెదక్ జిల్లా హవేల్ ఘనపూర్ మండ లంలోని డైట్ కళాశాల వద్ద నూతన డైట్ కళాశాల భవనానికి హాస్టల్ మెస్ లకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ,మెదక్ ఎంపీ మాధవనేని రఘు నందన్ రావులు భూమి పూజ చేశారు. మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావు మాట్లాడుతూ... మెదక్ జిల్లాలో నాణ్యమైన ఉపాధ్యాయులను తయారుచేసి సమాజా నికి అందించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఉపాధ్యాయ వృత్తి వల్ల సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి కల్లా నూతన భవన నిర్మాణం జరిగి తరగతులు మొదలు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా





మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లో మాట్లాడుతూ.. మెదక్ జిల్లా లో 11 కోట్ల రూపాయల తో నూతన డైట్ కళాశాల భవ నానికి భూమి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా ను విద్యలో మొదటి స్థానంలో ఉంచుతామన్నా రు. చదువుకోవడం వల్లనే ఉన్నత శిఖరాల ను అధిరోహించవచ్చని, చదువుకోవడం వల్ల మానవ వికాసం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డైట్ కళాశాల ఉపాధ్యాయలను తయారు చేసే కార్ఖానా కావాలన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి నూతన భవనాన్ని అందించే ప్రణాళికలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో.మెదక్ ఆర్డీవో రమాదేవి. డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధా కిషన్, హవేలీ ఘన్పూర్ సర్పంచ్. సాయిలు, సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ఉప్పల పాండు ముదిరాజ్ జయంతి



- **న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**సికింద్రాబాద్, జనవరి 02 ( సిద్దిపేట పవర్ ):**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ ఉద్యమకారుడు ఉప్పల పాండు ముదిరాజ్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రగతి సేవ సమస్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా ఉప్పల పాండు ముదిరాజ్ తెలంగాణ కోసం చేసిన ఉద్యమాలు, ఆయన సేవలను వక్తలు కొనియాడారు. సమాజ సేవే లక్ష్యంగా తాను స్థాపించిన తెలంగాణ ప్రగతి సేవ సమస్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యా ర్థులకు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలకు వేలాది పుస్తకాలను పంపిణీ చేస్తూ విద్యాభివృ ద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శకుంతల ముదిరాజు గారు, వీ. నర్సింగరావు ముదిరాజు గారిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రామచంద్ర య్య, వెంకట దాస్ ముదిరాజ్, ట్రస్ట్ కోశాధికా రి పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, విజ యకుమార్, కుమారస్వామి, నాగేష్, బిక్షపతి, రామోజీ, నర్సింగరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాఠశాలను సందర్శించిన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

గ్రామాన్ని అన్ని రంగలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్థానిక సర్పంచ్ పనుగట్ల శ్రీని వాస్ గౌడ్ అన్నారు. జగదేవపూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ ఆసుపత్రి, పశువుల ఆసుపత్రి ను మేజర్ గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. విద్యార్థులకు సంబంధించిన పలు సమస్యల గురించి ఉపాధ్యా యులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లో చదువుతున్న పిల్లల బాగోవులు ఎలా ఉన్నా యని పిల్లలకి టిఫిన్లతో భోజనాలు సదుపాయా లు సరిగా మెను ప్రకారం సమయానికి అందు తున్నాయా అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దిష్టికి తీసుకురా వాలని వాటి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు శాతం ప్రభుత్వం అందించే సౌకర్యాల అమలును పరిశీలించి



నాణ్యమైన విద్యను అందించడంపై సూచనలు చేశారు.విద్యార్థులు చదువులో మెరుగ్గా రాణిం చాలని మిమ్మల్ని కన్నా తల్లిదండ్రుల పేరు ప్రతి ష్టలు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నీ సందర్శించి రోగులకు సరైన వైద్యం అందుతుంద అని తె లుసుకున్నారు.హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లకు ఇబ్బంది లేకుండా చూడాలని డాక్టర్ ను కోరారు. ఆస్పత్రి నీ పర్యవేక్షించి, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. అయనతో పాటుగాడాక్టర్ సత్యప్రకాష్ వెట్నరీ డాక్టర్ శ్వేతా మాజీ వార్డు సభ్యులు కొంపల్లి మహేష్ సంధ్య సాయి కుమార్ పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ప్రభుత్వ వైద్య సిబ్బంది హరిప్ర సాద్ తదితరులు ఉన్నారు.



## శతకోటి హరేరామ యజ్ఞం విజయవంతంలో క్రియాశీలక పాత్ర పోషించిన శ్రీధర్ శర్మ

- **శ్రీధర్ శర్మ ను శాలువాతో సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

మార్కుక్ మండలం పాండు రంగా ఆశ్రమం లో 80 గ్రామాలలో భగవత్సేవా సమాజం శాఖలు స్థాపించిశతకోటి హరేరామ యజ్ఞం విజయవంతంలో క్రియాశీలక పాత్ర పోషించిన శ్రీధర్ శర్మను శ్రీ పాండురంగాశ్రమము నామ ప్రచార శిరోమణి బిరుదు తో సత్కరిం చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని శాలువాతో సన్మానించి గ్రామ ప్రథమ పౌరుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ భగవత్సేవా సమాజం జగదేవపూర్ శాఖ సభ్యులు. అయన వెంట పుల్లూరి వెంకటేశం వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

